

# అమ్మ మనసు

అపర్ణని చూడగానే రాజశేఖరం గారి గుండెల్లో గతంగొంతు విప్పిన సన్నని సెలయేరై ఆనందసంగీతాన్ని విన్పించింది. సంతోషంతో చిందులువేస్తూన్న గతం చిన్న ప్రశ్న అడిగింది.

"మీనాన్నగారేం జేస్తున్నారమ్మా?"

"క్షమించండి! ఆయన గురించి నాకేమీ తెలియదు!"

అపర్ణముఖాన అప్పటివరకూ ఉన్న ఆనందం, ప్రశాంతతా క్షణంలో అదృశ్యమైపోయాయి ఆ ప్రశ్న వినగానే.

"మీ అమ్మగారేం జేస్తున్నారో తెలుసుకోవచ్చా?"

ఒక్కక్షణం రాజశేఖరంగారి కళ్లల్లోకి చూసిందామె-"

"స్టేట్ బ్యాంక్‌లో ఆఫీసరుగా పని చేస్తున్నారు! రేడియో ఆర్టిస్టు రాజ్యలక్ష్మి మీకుతెలుసుననుకుంటాను. ఆమే మా అమ్మ! ఇంగ్లీష్ పత్రికల్లో వ్యాసాలు రాస్తూంటారు! రెండు మూడు పిక్చర్స్‌లో పాటలు పాడారు!" అపర్ణగొంతులో గర్వం. ఆనందం పోటీపడ్డాయి.

"ఐసీ! ఈ కాలేజీలో కమిటీ ప్రెసిడెంట్ నేనేనని మీ అమ్మగారికి తెలుసా?"

"తెలియదు! అమ్మకి అంత తీరిక వుండదు! నాక్వాలిఫికేషన్స్ మీకు తెలుసు! అర్హత వుందనుకుంటే ఉద్యోగం యిస్తారని నేనే వచ్చాను.!"

"యమ్.ఎస్.సి. ఎక్కడ చదివావమ్మా?" అప్యాయంగా ప్రశ్నించారాయన.

"మద్రాసులో !"

"నేను... .నే...ను...మీ...నా...న్న......'

సర్! ఒక్కమాట! మా అమ్మని

యలమంచిలి ఝాన్సీలక్ష్మి

మోసం జేసి మరో స్త్రీని డబ్బుకోసం పెళ్లాడి 'నాకు తండ్రి కావలసిన అదృష్టాన్ని పోగొట్టుకున్న మనిషి మీరేనని ఇంటర్వ్యూకు వచ్చిన తరువాత తెలిసింది. అమ్మకి ఫోన్ చేసి చెప్పాను? ఏమన్నదో చెప్పమంటారా?"

రాజశేఖరంగారు నిరాశతో,తలాడించారు

హిమవన్నగమంత ఎత్తు ఎదిగిన కన్నబిడ్డ విద్యా,వినయం, సంస్కారం, సభ్యతా చూసి మురిసిపోతూన్న ఆయన మనస్సు ఆమె గొంతులో కదుల్తూన్న నిర్లక్ష్యాన్నీ, అసహ్యతనీ గమనించి బాధగా నిట్టూర్చింది

ఇరవై రెండేళ్లు గడిచిపోయాక ఆమెని చూసిన ఆనందం యిట్టే ఆవిరైపోయింది.

"రాజ్యలక్ష్మీదేవి కూతురు లెక్చరరుగా కాలేజీలో పనిచేయడం విద్యార్థులకో వరం అని చెప్పమన్నది! మీరిచ్చే జీతానికి నాలుగు రెట్లు కంటే మించి శ్రమించే గుణం నాలో వున్నదని అన్నది! డబ్బుని గురించి ఆలోచించక విజ్ఞానం పంచడానికే వచ్చానని చెప్పమన్నది"

"ఐసీ! ఒకవేళ ఈ ఉద్యోగం యివ్వకపోతే ఏం చేయమన్నది?" రాజశేఖరంగారిలో అహం బుసలు కొట్టింది నిరాశను తట్టుకోలేక.

"మీ సభ్యతా సంస్కారాలకి శతకోటి వందనాలని చెప్పమన్నది! మరిక నేను వెళ్లొస్తాను సర్!" మరో మాటకి తావివ్వనేలేదామె. క్షణంలో ఆఫీసు రూమ్‌ని దాటి వెళ్లిపోయింది.

"ఎంత గుండె ధైర్యం! ముమ్మూర్తులా అమ్మపోలికే! తండ్రినని తెలిసీ రవ్వంతైనా చలించలేదు! ప్చ్!....."ఆయన మనస్సు గొణిగింది విచారంగా.

"నాకా వుద్యోగం రాదమ్మా!" ఆ సాయంత్రం తల్లితో అన్నది అపర్ణ.

"నీకు ఉద్యోగం అంత అవసరమా అపూ?" ప్రేమగా అడిగింది రాజ్యలక్ష్మి.

"పిల్లలకి పాఠాలు చెప్పడం నాకెంతో యిష్టం !"

"అంతేనా? లేక....ఆ మనిషి...పైన ..నాన్న అన్న భావంతో అనుబంధం పెంచుకోవాలన్పిస్తోందా?"

"అమ్మా! నేను నీకూతుర్ని! ఆయనకేమీగాను! బాధ్యతల్నీ, బంధాల్నీ వదిలి పారిపోయేవాళ్లంటే నాకు జాలి తప్ప మరేమీ వుండదు!" తల్లి ఒడిలో తలవాల్చి నిష్కర్షగా చెప్పింది.

"నా నుంచి ఏ అడ్డూరాదు అపూ నీకు! ఒకవేళ నీకామనిషి అండదండలు అవసరమనుకుంటే కాదనను!"

"నిన్ను నిర్దాక్షిణ్యంగా శిక్షించిన ఆ మనిషిని నువ్వు క్షమించగలవమ్మా" అపర్ణ గొంతుకతో ప్రశ్నించింది.

"క్షమి స్తుందని నే చెప్పలేనమ్మా! ఎందుకంటావా? నీకు ఆర్నెలలు అపుడు. పాకడం నేర్చుకొనే వయస్సు. అమ్మ ఆరోగ్యం అంతగా బావుండలేదు! ఉబ్బసంతో రాత్రింబవళ్లు బాధపడేది! క్లబ్‌లో తాగితూలుతూ ఏ అర్ధరాత్రికో వచ్చేవాడు. కొన్నిసార్లు రెండు మూడు రోజుల వరకు యింటి ముఖం చూసేవాడుగాదు. పేకాట, నిషా, ఆపైన ఆఫీసు టైపిస్టుతో షికార్లు! ఇవన్నీ మీ నాన్న చేసిన ఘనకార్యాలు! అదీ చాలక మేనమామ కూతురు పేర పది లక్షలున్నాయని విని ఆమెతో తిరగడం!"

అపర్ణ మేనమామ రాజారావుగారు బాధగా నిట్టూర్చారు అంత వరకూ చెప్పి! ఆయన్నిచూసి లేచికూర్చుంది. మావయ్య విన్నారన్న మాట నా ప్రశ్న? మనస్సులో రవ్వంత నిస్సహాయత, నిస్పృహాగాగొణిగాయి.

"మరి అమ్మ నెందుకు చేసుకున్నారో మీరడగలేదా మావయ్యా?"

"వయస్సు నిషాలో అమ్మ అందం తనని బంధించివేసిందని చెప్పాడు. ఆ తరువాత పైసా కూడా తీసుకురాని అమ్మపైన అసహ్యం, ద్వేషం పెరిగాయి! వ్యసనాలకి అలవాటుపడిన రాజశేఖరం మృగంలా మారి మీ అమ్మని తిట్టాడు! కొట్టాడు. ఇంటినుంచి తరిమేశాడు. నేనెక్కడికీ వెళ్లనని మొండిగా మీ అమ్మ మళ్లీ యింట్లో అడుగుపెట్టింది! రాక్షసుణ్ణి మించి హింసించాడారోజున! వసుంధరతో కలిసి యింటికి వచ్చి 'మా మేనమావ కూతురు? పెళ్లిజేసుకున్నాం! నీకిక యీ యింట్లో స్థానం లేదు!" అని చెప్పాడు. ఉందని అంటే. చంపిపారేస్తానన్నాడు. ఏడుస్తూ బ్రతిమాలితే కాళ్లతో తన్నాడు. మెట్లపై నుంచిదొర్లిపడిన మీ అమ్మని ప్రక్కింటి వాళ్లు ఆస్పిటల్‌లో జాయిన్ చేశారు! నువ్వు పని మనిషి భుజం మీద పడుకొని అమ్మకోసం వెక్కి వెక్కి ఏడుస్తున్నావు! ఆ మనిషి "ఈ రాక్షసిని కూడా అవతలికి విసిరేయ్" అని క్లబ్బు కెళ్లిపోయాడు!.... .."

"తరువాత అమ్మని మీరాదుకున్నారు! కాలేజీ చదువు లేని అమ్మ యమ్.ఏ. చేసింది మీ సహాయంతో. రేడియోలో లలిత సంగీతం పాడేంత వరకు మీరు అమ్మకు అండగా నిలిచారు. ఆఫీసరయ్యి తీరాలని పట్టుబట్టారు! కానీ.... ఆ మనిషి యిప్పుడు అమ్మని ప్రేమిస్తున్నాడు!"

"అపర్ణా! ఆపేయ్! నీ వివరణ నాకనవసరం"రాజ్యలక్ష్మి లేచి వెళ్లిపోయింది

## విదేశీ సేవాసంస్థ అధ్యక్షుడిగా భారతీయుడు



పార్క్‌వ్యూ బేటా క్లబ్ కో-అడ్వైజర్‌తో విజయ్ పురుగుల్లా.

జార్జియా బేటాక్లబ్ అధ్యక్షుడిగా భారతీయ యువకుడొకరు ఎన్నికయ్యారు.

ఇటీవల అట్లాంటాలోని రాడిసన్ హోటల్‌లో రెండు వేల మంది బేటాక్లబ్ విద్యార్థులు సమావేశమై ఈ క్లబ్ అధ్యక్షుడిగా విల్‌బర్న్‌కు చెందిన విజయ్ పురుగుల్లాను ఎన్నిక చేసారు. చాలాకాలంగా ఈ క్లబ్ విద్యార్థులకు సంబంధించి వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతోంది. ఈ సంస్థ జాతీయస్థాయి నాయకుడుకావాలని విజయ్ ప్రయత్నిస్తున్నాడు.

ఈ క్లబ్ అధ్యక్ష పదవితో బాటే విద్యార్థిమండలి అధ్యక్షుడిగాను, సైన్సు క్లబ్ సహాధ్యక్షుడుగాను పనిచేస్తున్నాడు.

విజయ్ క్యాంప్ క్రీక్ ప్రాథమిక పాఠశాలలో 5వగ్రేడ్ చదువుతున్న సమయంలోనే వీరి కుటుంబం భారత్ నుంచి విల్‌బర్న్‌కు తరలివెళ్లింది.

ఈ క్లబ్ ద్వారా విద్యార్థులకు అనేక సబ్జెక్టులలో పోటీ పరీక్షలు నిర్వహింపబడి, గెలుపొందిన వారికి స్కాలర్‌షిప్ సదుపాయం కూడా కలుగ చేయబడుతుంది.

విదేశాల్లోని సేవాసంస్థకు ఒక భారతీయుడు అధ్యక్షుడు కావటం మనకు గర్వకారణమే మరి!

వెంటనే.

"ఏవిటమ్మా! నీ క్కావలసింది? నిర్భయంగా చెప్పు!" రాజారావుగారి కంఠం వాత్సల్యంగా ప్రశ్నించింది

"అమ్మ సుఖపడలేదు మావయ్యా! ఆ మనిషి లేని లోటు నాకు లేదు! కానీ ఆ లోటు, అమ్మనుభవించింది! కనీసం యిప్పుడన్నా ఆ మహానుభావుడు మనిషిగా అమ్మను ఆదరిస్తాడేమో!"

"వద్దమ్మా! అమ్మకి నువ్వున్నావు! చాలు!" అన్నారాయన.

ఆ తరువాత వారం రోజులకి రాజశేఖరం గారు ఫోను చేశారు అపర్ణకు లెక్చరరు జాబ్ యిచ్చినట్లు.

"క్షమించండి! మావయ్య నాకు మరో చోట లెక్చరర్ జాబ్ యిప్పించారు!" అపర్ణ ఏ భావముద్వనించకుండా సమాధానం చెప్పింది.

"ఒక్కసారి యిక్కడికి రాగలవామ్మా! ప్లీజ్! కాదనకు!" ఆయన గొంతులో అనంతమైన ఆవేదన అనురాగం.

అపర్ణ కాదనలేక పోయింది. "ఏం మనుషులో?"నిట్టూర్చింది తండ్రిని తలచుకొని.

"వెళ్లు!" అన్నది రాజ్యలక్ష్మి, అపర్ణ అడగ్గానే.

"కోపం రాదు గదా!"

"ఎందుకూ? నీ యిష్టా యిష్టాల్ని శాసించడం నాకు రాదు అపూ! ఏది మంచో, ఏది చెడో తెలుసుకునే వయస్సు వచ్చాక మీ అమ్మ నీకో మంచి స్నేహితురాలు!" అన్నదామె.

కానీ ఆ సాయంత్రం అపర్ణ కాలేజీకి వెళ్లేసరికి రాజశేఖరం గారు హాస్పిటల్లో జాయినయ్యారు. అపర్ణ హాస్పిటల్ కే వెళ్లింది. ప్రిన్సిపాల్ "అక్కడికి తప్పకుండా వెళ్లమ్మా! రాజశేఖరం యిప్పుడు ఎవ్వరూ లేని ఏకాకి" అనగానే.

"వచ్చావా తల్లీ! నిన్ను చూడకముందే ఈ ప్రాణం పోయేదేనమ్మా! ప్రిన్సిపాల్ పుణ్యం గట్టుకుని వెంటనే డాక్టర్ని పిలిపించాడు!" ఆయన కళ్లనిండుగా నీళ్లు! కన్నకూతురి చేతుల్ని పట్టుకుని ఆప్యాయంగా, దగ్గరకు తీసుకున్నాడు. నిశ్శబ్దంగా చూస్తూండిపోయిందా దుఃఖాన్ని.

ఎంతో సేపటికి ఆయన తనను తాను నిగ్రహించుకుని అన్నాడు-

"నేను అమ్మని చాలా బాధపెట్టాను తల్లీ! అందుకే యీ గుండె జబ్బు! మంచి శిక్షే పడింది గదూ!" నవ్వారాయన సన్నగా.

అపర్ణ మనస్సులో అంతులేని వ్యథ, జాలితో కరిగిపోయింది.

"మీకు.... ఎవరూ లేరా!" 'నాన్నా' అనబోయి ఆగిపోయింది.

"నేనే ఎవరికీ ఏమీ గాకుండా ఒంటరిగా మిగిలిపోయానమ్మా!"

రెండుమూడురోజుల వరకు అపర్ణ ఆయన దగ్గరే వుండిపోయింది. తల్లికి ఫోను చేసి చెప్పింది.

"అమ్మా.... ఆయనకి హార్ట్ ఎటాక్ వచ్చింది! ఎవ్వరూ లేరిక్కడ... నేనుండిపోనా?"

"నాకూ యిప్పుడేతెలిసింది! సాయంత్రం మావయ్యవస్తాడు. వచ్చి ఫోంచేసి వెళ్ళు! భయపడకు. మావయ్య డాక్టరికి ఫోన్ చేసి చెప్పారు జాగ్రత్తగా చూడమని ఎటాక్ అంతసివియర్గా రాలేదట! భయం లేదన్నారు!"

రాజ్యలక్ష్మి కంఠం మామూలుగా వుంది. బాధలేదు. భయమూ అన్పించలేదు "ఏదో బాధ్యతని నిర్వహిస్తూన్నట్లు నిర్వికారంగా వుంది అమ్మగొంతు" అనుకుంది అపర్ణ.

రాజారావు వచ్చి అపర్ణని యింటికి పంపించాడు. రాజశేఖరంగారాయన్ని చూసి నమస్కారం చేశాడు, దుఃఖాన్ని నిగ్రహించుకుంటూ.

"అపర్ణ వుందిగా! మీకేం బెంగలేదిక!" అన్నారాయన.


ఓ పదిరోజులు అపర్ణకి తండ్రి సేవాశుశ్రూషలతోనే సరిపోయింది. ఆలోపల అన్ని వివరాలు ఆమె అడక్కుండానే చెప్పారాయనే. రెండో భార్య అమెరికాలో స్థిరపడిపోయిందని చెప్పగానే ఆశ్చర్యపోయింది.

"మరి... మీకు పిల్లలెవరూ లేరా నాన్నగారూ?" "నాన్నా" అని పిలవకుండా వుండలేకపోతోందాయన కన్నీళ్ళు చూసి.

"నువ్వు తప్ప నాకెవరూ లేరమ్మా! వసుంధరకి పిల్లలు పుడితే అందం పోతుందన్న భయం! అందుకే వెళ్ళిపోయిందసలు! వాళ్ళ అంతస్థుకి నేను సరిపోనని చెప్పింది వెళ్ళే ముందు! అక్కడే.... ఎవర్నో ఓ అమెరికన్ యువకుణ్ణి పెళ్ళి జేసుకుందట! ఈ ముసలివాణ్ణి భరించలేనన్నది!" నవ్వారాయన విరక్తిగా.

"మరి ముందు మిమ్మల్నెలా చేసుకుంది?"

"వాళ్ళకో మంచి బిజినెస్ మాన్ కావాలి! అది వాళ్ళ బిజినెస్ అభివృద్ధి



# వలస మొసళ్లు



గత 40 సంవత్సరాలుగా 102 దేశాల నుంచి మొసళ్ళు వలస వచ్చి ఇజ్రేల్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నాయట. ఇజ్రేల్‌లోని గలిలీ సముద్రతీరం వెంబడి ఎంచక్కా ఎండ వేడిమికి సేద తీరుతున్న ఈ రెండు మొసళ్ళూ క్రొత్తగా వలస వచ్చాయట. ఇవి మరికొన్ని మొసళ్ళకు జన్మనిచ్చాయట కూడా. మరి వాటిని ఎలా పెంచాలా అని కాబోలు ఆలోచిస్తున్నట్లున్నాయి!

---

చేయడం కోసమే! నాకు వలవేశారు. అంతస్థు, హోదాల్లో వున్న రుచి చూపించారు. ఆ నిషాలో నేను అమ్ముడుబోయానమ్మా? ఆ తర్వాత వాళ్ళు మెట్టుమెట్టుగా దింపేశారునన్ను! చెడ్డ స్నేహాలూ, వ్యసనాలూ నన్ను యిక్కడికి జేర్చాయి!" ఆవేదనతో వుడికిపోతోందాయన మనస్సు. రాజారావు గారితో చెప్పిందామె అన్ని సంగతులూ.

"మావయ్యా! అమ్మకు తెలుసా? యిదంతా?" అని అడిగింది చివరన.

"లేదమ్మా! అమ్మకి నువ్వూ, నీ భవిష్యత్తూ సాధ్యమైనంతవరకు నలుగురికీ సాయపడడం తప్ప మరో ముఖ్యమైన పనే లేదు!"

"ఒక్కసారి అమ్మవచ్చి చూస్తే బావుంటుంది మావయ్యా!"

రాజారావుగారు నవ్వారు.

"రాలేదని ఎందుకనుకున్నావ్? ప్రతి రాత్రీ వచ్చి చూసివెళ్తోంది! మీ నాన్నా, నువ్వూ మంచి నిద్రలో వున్నారని చెప్పింది."

అపర్ణ నిర్ఘాంత పోయింది.

"అయితే అమ్మ....నాన్నని క్షమించిందా మావయ్యా?" ఎంత సేపటికో ఆశ్చర్యాన్నుంచి తేరుకుని ఆనందంగా అడిగింది.

"ఏమో మరి ! నాకెలా తెలుస్తుంది? నువ్వే అడుగు! అన్నగా నేనామె మనస్సుని బాధ పెట్టే విషయం ప్రశ్నించలేనమ్మా!"

ఆ సాయంత్రం తల్లినడిగిందామె.

"రేపు నాన్నగారిని యింటికి వెళ్ళమన్నారమ్మా! మరి... అక్కడ... అదే ఆయన యింట్లో నౌకర్లు తప్ప ఎవరూ లేరట!"

"అయితే నువ్వెళ్ళు!"

"మరి...నువ్వు రావామ్మా!"

"ఎందుకంత భయం నీకు? నేను నీకు అమ్మని! నువ్వు నా ప్రాణానివి! నీ యిష్టాన్ని నేను కాదనను అపూ! కానీ నేను మాత్రం ఆ యింటికి రాలేనమ్మా! కారణం అడగొద్దు!" లాలించి జోలపాట పాడుతున్నంత నెమ్మదిగా, మధురంగా వున్నదామె స్వరం.

"అయితే నాన్నగారిని మనింటికే రమ్మంటాను?"

"నీ యిష్టం తల్లీ!" రాజ్యలక్ష్మి కూతుర్ని దగ్గరకు తీసుకుని "పిచ్చిదానివై పోకమ్మా! యీ బంధాల కోసం" అని నుదుటిపై ముద్దెట్టుకుంది ఆప్యాయంగా.

ఆ వార్త చెప్పగానే రాజశేఖరంగారు ఆశ్చర్యపోయారు.

"మీ అమ్మ దేవత తల్లీ!" అన్నారాయన హాయిగా నిట్టూరుస్తూ.

ఆరోజు రాజ్యలక్ష్మే అన్నగారి కారు పంపించింది హాస్పిటలుకి భర్తకోసం, రాజారావు గారు గేటు దగ్గర నిలబడి "తండ్రి కూతుళ్ళకి సుస్వాగతం" అన్నారు నవ్వుతూ.

"అమ్మేది మావయ్యా?" అపర్ణ ఆతురతని దాచుకోలేక అడిగింది.

"లోపలుందమ్మా! ఆ జాగ్రత్త! రాజశేఖరంగారూ!" అంటూ కారు దిగుతూంటే చెయ్యందించారాయన.

"అమ్మనిరమ్మను తల్లీ! ఒక్కసారి!" ఉద్వేగాన్నణు చుకుంటూ అడిగారు రాజశేఖరంగారు గదిలో పడుకోగానే.

అంతలో "ఫోనొచ్చిందమ్మా!" అని పని మనిషి చెప్పగానే అపర్ణ తండ్రికి పళ్ళరసం యిచ్చి వెళ్ళింది.

"హలో! నేనమ్మా! అమ్మని! మీ నాన్నగారూ నువ్వూ క్షేమంగా యింటికి చేరారా? మావయ్య వున్నారుగా! అన్నీ చూసుకుంటార్లే! ఆ! పని మీద వైజాగ్ వెళ్తున్నానమ్మా! రేపీ పాటికి వచ్చేస్తానమ్మా! జాగ్రత్త!"

ఏదో అడుగబోతూంటే ఫోను పెట్టేసిందామె.

"మావయ్యా! అమ్మ వైజాగ్ ఎందుకు వెళ్తోంది?"

"ఏమో మరి! ఇదుగో! ఉత్తరంలో రాసిందట!" రాజారావుగారు మౌనంగా అందించారో వుత్తరాన్ని.

"అపర్ణా!

నువ్వు నా ప్రాణం! అంతే! నాకెవరూ అంతకుమించిన బంధువుల్లేరు. ఉన్నా నాకే మీగారు. మీ నాన్నని నీ కోసం ఓ అమ్మగా క్షమించాను. కానీ భర్తగా ఆ మనిషిని నామనస్సు భరించలేదమ్మా! నా మూలాన నీకు నాన్న దూరంగావడం నేను సహించలేను! అమ్మగా నీకు ప్రతిక్షణం అండగా వుంటాను తల్లీ! నేను వైజాగ్‌కి బదిలీ చేయించుకున్నానపూ! సెలవుల్లో యిక్కడ అమ్మతో వుండు! బెంగగా వుంటే నాన్న దగ్గరికెళ్ళు! నీ పెళ్ళి 'సురేష్'తో జరుగుతుంది! మావయ్య పెళ్ళి ఏర్పాట్లు పూర్తవగానే నాక్కబురు చేస్తానన్నాడు. నీ పెళ్ళి మీ అమ్మా, నాన్న యిద్దరం ఘనంగా జరిపించుతాం! ఆ తరువాత మీ నాన్న ప్రక్కన నన్నెప్పుడు వూహించకు. అపర్ణా! క్షమించడం స్త్రీకి సాధ్యమే! కానీ విరిగి ముక్కలైన మనస్సుతో ప్రేమించడం అసంభవం తల్లీ! అందుకే యీ ప్రయాణం! ఈ విముక్తి నాకు ప్రసాదించింది 'ఓ అమ్మ మనస్సు' అని గుర్తుంచుకో కన్నా!

నీకోసం నిరీక్షిస్తూ-
అమ్మ"

అపర్ణ తండ్రికిచ్చిందా వుత్తరాన్ని మౌనంగా.●